విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 8 మే 2025 పేజీలు : 7 వేల : 2.00


## సీఎం రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం

# అధికారులకు కీలక సూచనలు



**మన వార్త** భారత్ ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో దేశ భద్రత, ప్రజల సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో రాష్ట్రం తరపున చేపట్టాల్సిన చర్యలపై సీఎం కీలక సూచనలు చేశారు. ఈ సమయంలో ప్రజలకు మనమంతా భారత సైన్యంతో ఉన్నామనే స్పష్టమైన సందేశం వెళ్లాలన్నారు. రాజకీయాలకు, పార్టీ లకు తావు లేకుండా మొత్తం యంత్రాంగం ఒక్కటిగా పని చేయాలని స్పష్టం చేశారు.అత్యవసర సేవల శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని, వారు అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించారు. మంత్రులు, ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు సమీక్షల్లో పాల్గొనాలని, విదేశీ పర్యటనలు తక్షణమే రద్దు చేసుకోవాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని మూడు పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానించాలని ఆదేశించారు.రెడ్ క్రాస్ సమన్వయంతో బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు సిద్ధంగా ఉంచాలని, అత్యవసర మెడిసిన్ స్టాక్ సిద్ధం చేయాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో బెడ్ల పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్ష జరిపి, సమాచారం తీసుకోవాలని చెప్పారు. సోషల్ మీడియాలో అసత్య సమాచారం పంచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల్లో ఆందోళన పెరగకుండా అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా ప్రకటనల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుండి అనధికారికంగా నివసిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఉన్న విదేశీ రాయబార కార్యాలయాలు, ఐటీ కంపెనీలు, ఇతర కీలక ప్రాంతాల్లో భద్రత పెంచాలని సూచించారు. హిస్టరీ షీటర్లు, పాత నేరస్తులపై పోలీస్ శాఖ కఠిన నజరం ఉంచాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఏదైనా అనుమానాస్పద పరిస్థితి తలెత్తిన వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఆపరేషన్ సింధూర్‌ను పహల్గామ్ ఉగ్రదాడికి

# తగిన సమాధానం హిమాన్షి




**మన వార్త** పహల్గాం టెర్రర్ ఎటాక్‌లో మరణించిన 26 మంది మృతుల కుటుంబాలు అనుభవించిన బాధ ఇప్పుడు సరిహద్దు అవతల ఉన్నవారికి తెలిసిందని హిమాన్షి అన్నారు.జమ్మూ కాశ్మీర్?లోని పహల్గాంలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించారు. 26 మంది టూరిస్టులను విచక్షణరహితంగా కాల్చి చంపారు. పహల్గాం ఉగ్రదాడి మృతుల్లో లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ ఒకరు. పెళ్లి జరిగిన ఐదు రోజులకే తన భార్య హిమాన్షితో కలిసి పర్యాటక ప్రాంతం పహల్గాంకు వచ్చాడు వినయ్. అదే సమయంలో ఉగ్రవాదులు దాడి చేయడంతో వినయ్ నర్వాల్ మరణించాడు. ఉగ్రదాడిలో మృతి చెందిన భర్త మృత దేహం పక్కన హిమాన్షి నర్వాల్ కూర్చొని రోదించిన తీరు యావత్ దేశ ప్రజల హృదయాలను కదిలించింది. ఆపరేషన్ సిందూర్‌ను పహల్గామ్ ఉగ్రదాడికి తగిన సమాధానంగా అభివర్ణించారు. ఇది 26 మంది మృతుల కుటుంబాల బాధకు దక్కిన గౌరమన్నారు. "భారత దళాలు, ప్రధాని మోడీ ప్రభుత్వం ఉగ్రవాదులకు, వారి నిర్వాహకులకు ఆపరేషనన్ సిందూర్ ద్వారా బలమైన సందేశాన్ని పంపాయి. ఆ రోజు దాడి చేసిన వారిని తన భర్తను విడిచిపెట్టమని వేడుకున్నా. నా పెళ్లి జరిగి ఆరు రోజులే అయిందని వారికి చెప్పాను. కరుణించమని అడిగాను. కానీ ఉగ్రవాదులు మోడీని అడగండని అన్నారు. ఈ రోజు మోడీ జీ, మన సైన్యం వారికి సమాధానం ఇచ్చాయి" అని హిమాన్షి ఎమోషనల్ కామెంట్స్ చేశారు. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నందుకు సంతృప్తిగా ఉంది.ఈ క్రమంలో పహల్గాం ఉగ్రదాడికి భారత్ బదులు తీర్చుకుంది. 2025, మే 7 బుధవారం అర్ధరాత్రి తర్వాత 1.44 గంటలకు పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే)తో పాటు పాక్‌లోని 9 టెర్రరిస్ట్ స్థావరాలపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ మెరుపు దాడులు చేసింది. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మిస్సైళ్లు, బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో వివిధ టెర్రరిస్టు గ్రూపులకు చెందిన దాదాపు 100 మంది టెర్రరిస్టులు హతమయ్యారు.

## ఆపరేషన్ సింధూర్‌ను రాత్రంతా పర్యవేక్షించిన ప్రధాని మోదీ



**మన వార్త** పహల్గాం ఘటనకు ప్రతీకారంగా భారత్ ఆర్మీ పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై అర్ధరాత్రి వైమానిక దాడులు చేసిన విషయం తెలిసిందే. ఆపరేషన్ సింధూర్‌ను ప్రధాని మోదీ రాత్రంతా పర్యవేక్షించారు. వార్‌రూమ్ నుంచి ఆయన లైవ్‌లో వీక్షించారు. ప్రతీ అప్‌డేట్‌ను మినిట్ టూ మినిట్ అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా 9 ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఆర్మీ మెరుపు దాడులు చేసింది. ఆయా స్థావరాలను విజయవంతంగా కూల్చేయడంతో ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఉగ్రస్థావరాలు నేలమట్టం కాగానే 'జైహింద్' అంటూ డిఫెన్స్ మినిస్టర్ రాజ్‌నాథ్ సింగ్ ట్వీట్ చేశారు. అలాగే 11 కేంద్ర క్యాబినెట్ కమిటీ భేటి కానుంది. ఈ సమావేశానికి ముందు ప్రధాని మోదీ అధ్యక్షతన క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ(సీసీఎస్) మీటింగ్ జరగనుంది. ఆపరేషన్ సింధూర్, పాక్ ప్రతిదాడులు, యుద్ద సన్నద్దతపై చర్చించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపునివ్వనున్నట్టు తెలుస్తోంది. కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రదాడి తర్వాత నుంచి 3 సార్లు సీసీఎస్ మీటింగ్ జరిగింది.

# భారత్ కు యుద్ధం చేసే ఆలోచన లేదు

## రెచ్చగొడితే మాత్రం ధీటుగా తప్పకుండా బదులిస్తాం




**మన వార్త** భారత్ లో పహల్గాం టెర్రరిస్ట్ అటాక్ తర్వాత భారత్ డివెంజ్ తీర్చుకుంది. మే 6 మంగళవారం అర్ధరాత్రి తర్వాత 1.44 గంటలకు పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే)తో పాటు పాక్‌లోని 9 టెర్రరిస్ట్ స్థావరాలపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ మెరుపు దాడులు చేసింది. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మిస్సైళు ,, బాంబుల వర్షం కురిపించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ చేపట్టిన ఈ కౌంటర్ ఎటాక్?లో లష్కరే తోయిబా, జైషీ మహ్మద్, హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్రవాద సంస్థలకు చెందిన దాదాపు 90 మంది టెర్రరిస్టులు హతమయ్యారు. ఈ క్రమంలో ఆపరేషన్ సిందూర్ గురించి వివిధ దేశాలకు చెందిన భద్రతా సలహాదారులతో భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ చర్చించారు. ఈ మేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, యూకే ఎన్ఎస్ఏ జోనాథన్ పావెల్, సౌదీ ఎన్ఎస్ఏ ముసైద్ అల్ ఐబాన్, యూఏఈ ఎన్ఎస్ఏ షేక్ తహ్నూన్, యూఏఈ ఎన్ఎస్సీ సెక్రటరీ జనరల్ అలీ అల్ షమ్సీ, జపాన్ ఎన్ఎస్ఏ మసటకా ఒకానో, సీపీసీ సెంట్రల్ కమిటీ పొలిటికల్ బ్యూరో సభ్యుడు, పీఆర్సీ విదేశాంగ మంత్రి వాంగ్ యి, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ బోన్ యొక్క దౌత్య సలహాదారు, రష్యన్ ఎన్ఎస్ఏ సెర్గీ షోయిగుతో బుధవారం అజిత్ దోవల్ ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి వారికి వివరించారు. ఆపరేషన్ సిందూర్?లో భాగంగా తీసుకున్న చర్యలు, దాని అమలు విధానం గురించి వాళ్లకు చెప్పారు. పహల్గాంలో ఉగ్రదాడికి కౌంటర్ ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెంచే ఆలోచన భారత్?కు లేదని చెప్పిన అజిత్ దోవల్,పాక్ రెచ్చగొడితే మాత్రం దానికి ధీటుగా తప్పకుండా బదులిస్తామని ప్రపంచదేశాలకు అజిత్ దోవల్ స్పష్టం చేశారు. భవిష్యత్ లోనూ మా మిత్ర దేశాలతో సమాచారం పంచుకుంటామని ఆయన పేర్కొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA



MINISTRY OF NEW AND RENEWABLE ENERGY
సోలార్ గృహ విద్యుత్ ఉత్పత్తి రంగంలో
సరికొత్త శకం...
మన జమ్మికుంటలో...
PM-సూర్య ఘర్ మఫ్త్ బిజిలీ యోజన
తక్కువ ఖర్చుతో సోలార్ ప్యానల్స్
ఎంపిక కోసం ఇప్పుడే సంప్రదించండి...
SOLAR HOME
కార్తీకేయ సోలార్ పవర్
సిటికేబుల్ లైన్, పద్మశాలి భవన్ ప్రక్కన, పాత గ్రేన్ మార్కెట్ రోడ్, జమ్మికుంట.
సెల్ : 98499 96007 - బచ్చు తిరుపతి
సెల్ : 98496 58606 - కంకణాల సురేందర్‌రెడ్డి
ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై 3KW యూనిట్‌ని ఇన్‌స్టాల్ చేయడం ద్వారా నెలకు 300 ఆపైన విద్యుత్ యూనిట్స్‌ని ఉత్పత్తి చేసి కేంద్ర ప్రభుత్వ వారు అందించే 78,000 రూ॥ సబ్సిడీని అందుకోవచ్చు.
ప్రొడక్ట్ వారంటీ వివరాలు :
- 25-30 సం॥ల ప్యానెల్ వారంటీ
- 7-10 సం॥ల ఇన్వర్టర్ వారంటీ మరియు 5 సంవత్సరాల సర్వీస్ వారంటీ
కావలసిన ఏరియా రూఫ్ టాప్ మీద లేదా రేకుల షెడ్ మీద 200-250 SFT
TATA POWER SOLAROOF TATA POWER SOLAROOF TATA POWER SOLAROOF
3KW యూనిట్‌ని పూర్తి ప్రాజెక్ట్ ధర రూ॥ 2,10,000/- మరియు 10,000/- రూ॥ ప్రతి కస్టమర్‌కు అదనంగా ఖర్చు అవుతుంది
1. Load Expansion Charges Rs. 1650/- per kilowatt (Expansion up to 3kilo watt by Customer)
2. Net Metering Charges Rs. 2950/-
3. TS REDCO fees Rs. 1850/-
4. Civil work cost approximately Rs. 2000/-
EMI ఆప్షన్ అందుబాటులో ఉంది
SBI Union Bank of India TGB

Prime Minister Surya Ghar Yojana Scheme

| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం.. చందుర్తిలో సంబరాలు..



**-బిబిచందుర్తి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువకుల సంబరాలు..**

**చందుర్తి మండలం మే 07 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

చందుర్తి ప్రధాన బస్టాండ్ కూడలి వద్ద బుధవారం టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు ... ఆపరేషన్ సింధూర్ నామకరణంతో ఉగ్రవాదుల స్థావరాలను ఉగ్రవాదులను హతమార్చిన భారత సైన్యం అభినందిస్తూ జాతీయ జెండాలతో ప్రధాన రహదారిపై దేశభక్తిని చాటుకున్నారు... ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజ్జు మాట్లాడుతూ...పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడితో యావత్తు దేశం రగిలిపోయిందని పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని ప్రతి భారతీయుడు కోరుకున్నట్లే భారత సైన్యం ఉగ్రవాదులను హతం చేసి భారతదేశ సత్తాను మరోసారి చాటిన భారత సైన్యాన్ని ఆయన అభినందించారు.... ఈ కార్యక్రమంలో .. కాంగ్రెస్ నేతలు పులి సత్యం గౌడ్., పోన్నెట్టి వెంకటేష్,, సీనియర్ క్రీడాకారులు మహమ్మద్ జాకీర్, మహమ్మద్ అహ్మద్ పాషా, పులి నారాయణ, ఓరగంటి వెంకటేష్,... యువకులు మోతే శివ,, హరిబాబు, రాంబాబు, బాలవేణి సంతోష్, మోతే రాజ్ కుమార్, అభి, శ్యామ్, అస్మత్, లావన్ కుమార్, అన్వేష్, సాయి, అప్సర్ పాషా నందు, అజయ్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## రక్తదానం చేసిన యువకుడు



**మల్యాల. మే 07(మన వార్త ప్రతినిధి. రమేష్)**

మల్యాల కేంద్రానికి చెందిన యువకుడు కొక్కుల వేణు ఆపదలో ఉన్న రోగికి రక్తదానం చేసి ఆదుకున్నాడు. కరీంనగర్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్ కు రక్తం అవసరం కావడంతో వెంటనే స్పందించిన వేణు బ్లడ్ బ్యాంకుకు వెళ్లి రక్తదానం చేశాడు. ఈ సందర్భంగా ఆయనను మల్యాల బ్లడ్ డోనర్స్ నిర్వాహకులు బండారి చందు అభినందించడంతోపాటు, ఇలాంటి గొప్ప పనిని మరింత మంది ఆదర్శంగా తీసుకొని ఆపదలో ఉన్న వారిని రక్తదానం చేసి ఆదుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు వేణును అభినందించారు. -

## భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**-మానకొండూర్-ఏడిఏ శ్రీధర్...**

**శంకరపట్నం:మే07(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు భూమికి సంబంధించిన వివరాలతో కూడిన సమాచారంతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మానకొండూర్ ఏడిఏ శ్రీధర్ అన్నారు. శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో బుధవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రేషన్ విధానాన్ని తీసుకువచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటేష్,ఏఈఓ లక్ష్మి ప్రసూద,రైతులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి కోసం తీవ్ర పోటీ



**-సుమారు 20 వరకు దరఖాస్తు ...**

**-అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే ...**

**-చేగుంట...**

**మే 07(మన వార్త ప్రతినిధి నరేందర్)**

కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న మంచి పనులను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ బిజెపిలు కాంగ్రెస్ పార్టీనీ వ్యతిరేకిస్తున్నాయని, సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పోస్ట్ పెట్టిన వెంటనే స్పందించి కౌంటర్ ఇవ్వాలని ఫిషర్స్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు, చేగుంట మండల కేంద్రంలోనీ శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్లో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి మండల స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫిషర్స్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ హాజరయ్యారు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం తీవ్ర పోటీ నెలకొంది సుమారు 20 మంది వరకు అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నారు, అనంతరం వివిధ ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను అందజేశారు అనంతరం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ వరప్రసాద్, ఫీషర్స్ కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసి ఎప్పటికప్పుడు బిజెపి బీఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలియజేస్తూ పాదయాత్ర నిర్వహించడం జరిగిందని వారు గుర్తు చేశారు, పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలను నాయకులను పార్టీ ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటుందని, పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని రైతులకు రుణమాఫీ, ఉచిత గ్యాస్, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు దుమ్మెత్తి పోయడం జరుగుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు, బిజెపి పార్టీ మత విద్వేషాలను రెచ్చగొడుతూ కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ కాలం వెళ్లదిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో %ఎష% సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్,చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ కుమార్, నార్సింగ్ మండలం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కన్వీనర్ జూకంటి రాజా గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్,వెంగళ్రావు, మాజీ టెలికం బోర్డ్ సభ్యులు అంచనురి రాజేష్,బాలరాజ్ గౌడు,అయిత పరం జ్యోతి, కాశ బోయిన భాస్కర్, బాచి స్వామి, శ్రీనివాస్, స్టాలిన్ నర్సింలు,తదితరులు పాల్గొన్నారు

## అశోక చక్ర అవార్డు ఆసక్తి, అర్హత గల పోలీసులు దరఖాస్తు చేసుకోవాలి..



**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ...**

**వేములవాడ , మే 07 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

స్వాతంత్ర దినోత్సవం 2025 నాడు సాహసోపేతంగా ప్రజలను కాపాడిన పోలీసులకు కేంద్ర హోం శాఖ అందించే అశోక చక్ర అవార్డు కోసం ఆసక్తి అర్హత గల పోలీసులు దరఖాస్తుల సమర్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల ప్రాణాల రక్షణలో సాహసోపేతంగా వ్యవహరించిన పోలీసు అధికారులకు కేంద్ర హోంశాఖ అవార్డులు అందిస్తుందని అన్నారు. ప్రజల ప్రాణాల రక్షణలో తన ప్రాణాలు పణంగాపెట్టి అమరులు అయిన వారికి అశోక చక్ర, ప్రస్ఫుటమైన శౌర్యం ప్రదర్శించిన వారికి కీర్తి చక్ర, శౌర్యం ప్రదర్శించిన సిబ్బందికి శౌర్య చక్ర అవార్డులు ప్రధానించడం జరుగుతుందని తెలిపారు ఆసక్తి గల అభ్యర్థులు సిరిసిల్ల ఎస్పీ కు తమ దరఖాస్తులు నిర్ణీత నమూనాలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులు ధైర్య సాహసాల వివరాలు పూర్తిగా తెలియజేయాలని, జూలై 2024 నుంచి జనవరి 2025 మధ్యలో జరిగిన సంఘటన అయి ఉండాలని, ఫోటోగ్రాఫర్ వివరాలు సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు



**మల్యాల. మే 07(మన వార్త ప్రతినిధి)**

ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని కొండగట్టు ఆంజనేయ స్వామికి మల్యాల మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై మొదలైన యుద్ధం విజయవంతం కావాలని, మన సైనికులకు, ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం కలగకూడదని ఆంజనేయస్వామిని వేడుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి, అమీత్షాకు కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజుల మల్లేశం. జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. మాజీ ఎంపిటీసీ కొల్లూరు గంగాధర్. కిల్లేటి రమేష్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. యాగండ్ల లక్ష్మీనారాయణ. కోను శ్రీనివాస్. నులుగొండ సురేష్. పిల్లి రాజశేఖర్. పొన్నం సాయికుమార్. సామ మైపాల్. మల్లేశం యాదవ్. హరీష్. ఆనందం. సంతోష్. గంగాధర్. శ్రీధర్ గౌడ్. హర్షవర్ధన్. గౌతమ్. సాయి. నీలం రవి. పరశురాములు. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సాయుధ దళాల చర్యలు పాకిస్తానుకు తగిన గుణపాఠం..



**-పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం...**

**వేములవాడ , మే 07 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

కాశ్మీర్ ఆర్థికాభివృద్ధిని అడ్డుకునేందుకు ఎప్రిల్ 22 న పహల్గామ్ లో బారత పర్యటకులపై ఉగ్రవాదుల దాడిలో సుమారు 26 మందిని ఆతి క్రూరంగా కాల్చి చంపడం,కాల్చి చంపిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ అండగా ఉండడంతో పాటు,ఈ ఉగ్రదాడి వెనుక లాష్కరే తోయిబా కుట్ర ఉండడంతో , భారత్ ప్రతీకార చర్యగా పాకిస్తాన్లో భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ సాయుధ ధళాల చర్యలలో బాగంగా 90 మంది ఉగ్రవాదులను హతమార్చి, వారి తొమ్మిది స్థావరాలను భూస్థాపితం చేసిన విషయంలో ,ఆపరేషన్ సిందూర్ విజయవంతం అవడంతో బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ హర్షం వ్యక్తం చేశారు. తీవ్రవాద శిబిరాలను సంపూర్ణంగా తుడిచిపెట్టే ప్రక్రియలో భారత ఆర్మీకి మరింత ధైర్యాన్ని,బలాన్ని చేకూర్చుటకు ప్రతి ఒక్క భారతీయుడు అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ,పహెల్గాం బాధితులకు న్యాయం జరిగిందని, మల్లీ ఇలాంటి సంఘటనలకు పాల్పడకుండా తగిన గుణపాఠం పాకిస్థానుకు జరిగిందని,ఉగ్రవాదం,ఉన్మాదం ఏ రూపంలో వున్నా, ఏ దేశంలో వున్నా ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే అని నరేందర్ అన్నారు.

## ఈనెల మే 20న జరుగు దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 7 (మన వార్తా ప్రతినిధి )**

కసనబోయిన పద్మ అధ్యక్షతన జరిగిన సిఐటియు మండలం మహాసభలో సిఐటియు జిల్లా కోశాధికారి జిలకర పద్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాన్ని రద్దుచేసి 4 లేబర్ కోడ్ తీసుకొచ్చిందని, దీనివలన రానున్న కాలంలో కార్మిక వర్గానికి అనేక నష్టాలు ఉన్నాయని ,ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ ఆదాని, అంబానీలకు కట్టబెడుతూ ఈ రోజున దేశాన్ని ప్రధాని మోడీ అంబానీకి తాకట్టు పెడుతున్నారని దీన్ని సిఐటియుగా శ్రామిక వర్గం వ్యతిరేకిస్తుందని పెట్టుబడిదారులు, కార్పొరేట్లు లక్షల కోట్ల పన్నులు ఎగవేశారని సమస్త కార్మిక వర్గం మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మే 20 తారీకు జరుగు చారిత్రాత్మకమైన సమ్మె ,ఈ యొక్క సార్వత్రిక సమాచారంగా నిలిచిపోతుందని అన్ని రంగాల కార్మికులు భారీ ఎత్తున పాల్గొని ఈ యొక్క సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు వీర్ల రమేష్ ,గండమాల భాస్కర్, మూడు కాంతారావు, ఎస్ కే బాబా, వజ్జా నాగమణి , పగడాల లక్ష్మణ్, షర్టు నరసింహారావు ,కాసు శ్రీనివాస్ రెడ్డి ,ఆశ వర్కర్ వజ్జా లక్ష్మి, మూకురా కృష్ణవేణి ,బండారు స్వాతి, వీరమ్మ, కమల తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 7 (మన వార్తా ప్రతినిధి)**

సుజాతనగర్ మండలం సుజాతనగర్ గ్రామపంచాయతీ ఒకటో వార్డు ఆటో యూనియన్ జిల్లా నాయకులు కొల్లూరు కాశయ్య కుమా ర్తె వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మండల కార్యదర్శి వీర్ల రమేష్ సుధాకర్ రెడ్డి వేములపల్లి సత్యనారాయణ నాయకులగూడెం స్కూల్ చైర్మన్ గొలుసుల నరసింహారావు చిట్టూరి సుధీర్ కుమార్ మాసిన శ్రీకాంత్ శేషాద్రి కిషోర్ పెద్ద మల్ల శరత్ పాస్టర్ ముక్తేశ్వరరావు చింతాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారులి

## ఘనంగా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



**గజ్వేల్ మే 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సకల గుణ సంపన్నులు ఆర్యవైశ్యులు కాగా, ధర్మబద్ధమైన వ్యాపారం వారికే సాధ్యమని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త, పట్టణ శాఖ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, యువజన అధ్యక్షుడు గౌరీ శంకర్,ప్రమాణ స్వీకార మహోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్ గుప్త,నక్క రాములు గౌడ్, సుఖేందర్ రెడ్డి, నాచగిరి నిత్యాన్నదాన సత్ర చైర్మన్ కొమురవెల్లి శంకరయ్య గుప్త, ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ సత్యనారాయణ గుప్త, కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి గుప్త, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్,నేతి శ్రీనివాస్, కైలాస ప్రభాకర్,ఆర్యవైశ్య మహాసభ మండల ప్రధాన కార్యదర్శి సూర ఆంజనేయులు, కోశాధికారి గంగిశెట్టి వెంకటేశం, ఉపాధ్యక్షులు మల్యాల వెంకటేశం, కొమురవెల్లి రమేష్, పొద్దుటూరు విజయ్, నాగేష్, బల్లి నాగరాజు, పొద్దుటూరు శేఖర్, గంగిశెట్టి ఉమేష్, కైలాస ప్రశాంత్, కాశీనాథ్,సంతోష్, జిల్లా మహిళా విభాగం కోశాధికారి గంగిశెట్టి నాగమణి, గజ్వేల్ పట్టణ అధ్యక్షురాలు శారద, ప్రధాన కార్యదర్శి వినోద, కోశాధికారి జగ్గయ్యగారి లత, ఉపాధ్యక్షురాలు గంగిశెట్టి లక్ష్మి, ఆర్యవైశ్య నాయకులు మహిళలు,యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పి హెచ్ డి పట్టా పొందిన మన గజ్వేల్ యువకుడు ఎండి కలీముల్లా



**గజ్వేల్ మే 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన ఏం డీ కలీముల్లా .హాసన్.ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కామర్స్ విభాగంలో కామర్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ఎస్ వి సత్యనారాయణ ఆధ్వర్యంలో పరిధిలో గృహాల ఘన వ్యర్థ నిర్వహణపై ప్రజల అవగాహన, దృక్పథం మరియు ప్రవర్తన అంచనా అనే అంశం పై పరిశోధన చేసి పి హెచ్ డి డాక్టరేట్ పట్టా పొందారు ఈ సందర్భంగా గజ్వేల్ లో బుదవారం కరిముల్లా కుటుంబ సభ్యులు చాలా గర్వంగా ఉందని కుటుంబ సభ్యులు,మిత్రులు ప్రశంసిస్తూ సంబరాలు చేసుకున్నారు.యువతకు ,విద్యార్థులకు ఆదర్శంగా ఉంటూ ఇంకా మరెన్నో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు

## ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన దినోత్సవం..



**శంకరపట్నం:మే07(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలో బ్రహ్మంగారి ఆరాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శంకరపట్నం మండలం కేశవపట్నం శివారులోని వెంకయ్యగుట్ట వద్ద విశ్వకర్మ మండపంలో విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్యసంఘం మండల అధ్యక్షులు తాటికొండ సదానందచారి ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ..శ్రీ గోవిందమాంబ సమేత,శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సజీవ సమాధి అయిన శుభదినం సందర్భంగా ప్రతి ఏటా బ్రహ్మం గారి ఆరాధన దినోత్సవం జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు.కలియుగంలో ఏ రోజు ఏం జరుగుతుందో అనే విషయాన్ని ముందే గ్రహించి తత్వ బోధన చేసిన మహానీయుడు బ్రహ్మంగారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నర్సింగోజు కృష్ణ చారి,మంతెన రవీంద్ర చారి,ప్రధాన కార్యదర్శి కొండపాక ప్రసాద్ చారి,ప్రచార కార్యదర్శి కస్తూరి రమేష్,సంఘం నాయకులు రామచంద్రం,రవీంద్ర చారి,సంతోష్,వీరాచారి,రావుల శంకర్,పంచకోటి రాజు, లింగమూర్తి,శ్రీనివాస్,భద్రయ్య, వెంకటేశ్వర్లు,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ వున్న తమ పిల్లలను తల్లిదండ్రులు మరింత ప్రోత్సహించాలి




**-సీపీ సన్‌ప్రీత్ సింగ్..**

**హసన్ పర్తి మే07(మనవార్త ప్రతినిధి):**ప్రతిభ వున్న పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు ప్రోత్సహించి పిల్లల అభ్యున్నతికి కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించుకున్న ఎస్.ఐ కుమారుడిని వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం అభినందించారు.హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఎస్.ఐగా పనిచేస్తున్న దామెరుప్పుల దేవేందర్ తనయుడు మాస్టర్ దామెరుప్పుల అక్షిత్ రవీంద్ర ఠాగూర్ వ్రాసిన వేర్ ది మైండ్ ఈజ్ విట్‌అవుట్ ఫీయర్ రచనను ఏడు భాషల్కైన తెలుగు,కన్నడ,హిందీ,బెంగాలి,మరాఠితో పాటు ఇంగ్లీష్,స్పానిష్ భాషల్లో మూడు నిమిషాల పది గడియల్లో కంఠస్థంతో ఆనర్గళంగా చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సాధించాడు. ఈ సంస్థవారు ఇటీవల మాస్టర్ అక్షిత్ పేరును ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ నమోదు చేసినట్లుగా జారీ చేసిన దృవీకరణ పత్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మాస్టర్ అక్షిత్‌కు అందజేసారు. ఈ సందర్బంగా అక్షిత్ సాధించిన ఘనతను పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా తిలకించి మాస్టర్ అక్షిత్‌తో పాటు తల్లిదండ్రులు దేవేందర్, స్వప్న, మెంటర్ కోమనేని రఘును పోలీస్ కమిషనర్ అభినందించాడు.ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధినిర్వహణ భాగంగా పోలీసులు బీజీగా వున్న తమ పిల్లల అభ్యున్నతి కొసం కొద్ది సమయాన్ని కేటాయిస్తూ తమ పిల్లలను ఉన్నత స్థానాల్లో నిలుపుతున్న పోలీస్ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గజ్వేల్ అభివృద్ధికి పెద్దపీట



**-సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన...**

**-మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి...**

**గజ్వేల్ మే 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అవసరమైన నిధులు సాధిస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం గజ్వేల్ లోని ఢిల్లీ వాలా హోటల్ సమీపంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తుండగా, త్వరలోనే రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. లాటరీ పద్ధతిన ఎంపిక చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు అంశాన్ని కలెక్టర్ దృష్టికి తేనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ పాపాలు, నాయకుల స్వార్థం ఫలితంగా ఇండ్లు కేటాయించినప్పటికీ అప్పగించలేదని అన్నారు. కేవలం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కమిషన్ల కోసమే నిర్మాణాలు చేపట్టగా, ప్రయాణికులకు అందుబాటులో లేకుండా బస్టాండ్ నిర్మాణం చేపట్టి వృధాగా వదిలేసినట్లు తెలిపారు. అంతేకాకుండా గజ్వేల్, ప్రజ్ఞాపూర్ బస్టాండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. నిర్మాణాల్లో నాసిరకం పనులు చేపట్టడంతో పదేళ్లు కాకుండానే పగుళ్లు ఏర్పడుతుండగా, చిన్నపాటి వర్షానికి సమీకృత భవనంలో నీరు నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ సహకరించనప్పటికీ ప్రభుత్వ అనుమతితో పెండింగ్ లో ఉన్న 800లకు పైగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. గజ్వేల్ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని, అసంపూర్తి దశలో ఉన్న పనుల కోసం నిధుల మంజూరీకి ప్రతిపాదనలు సిద్ధం చేసి సీఎం రేవంత్ రెడ్డికి దృష్టికి తెచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, సుఖేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, యాదగిరి, నేతలు సమీర్, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, జంగం రమేష్ గౌడ్, ఆజ్గర్, సబ్బని నరేష్, అజ్గర్, చెప్యాల శేఖర్, సురేష్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్ యాదవ్ కు పార్టీలో సముచిత స్థానం రాజకీయంగా రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉంది



**శేరిలింగంపల్లి, మే 07 (వాన వార్త ప్రతినిధి)**

పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతం మాజీ మంత్రి హరీష్ రావు ప్రశంసలు,రానున్న పదవుల పంపకాల్లో సముచిత స్థానం దక్కుతుంది. మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్ యాదవ్. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తాం. ఏ బాధ్యత ఇచ్చినా సంతోషంగా పని చేస్తాం. మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే మా లక్ష్యం భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి. ఉద్యమ స్ఫూర్తితో శేరిలింగంపల్లిలో పార్టీ కోసం ముందుండి పోరాడాలని బీఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్ కు మాజీ మంత్రి, భారాస సీనియర్ నేత హరీష్ రావు సూచించారు. పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని, త్వరలో జరిగే పదవుల పంపకాల్లో అవకాశం దక్కనుందని వెల్లడించారు. హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో ఆయనను రవీందర్ యాదవ్. మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేతో జరిగిన వివాదం నాటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు. రవీందర్ యాదవ్ ముందుండి పోరాడారని హరీష్ రావుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వివరించారు. స్థానికంగా మంచి పేరున్న యువనేతగా రవీందర్ యాదవ్ ఎదుగుతున్నారని కొనియాడారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో భారాస పార్టీనే రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. శేరిలింగంపల్లిలోని ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని, మరోసారి అలాంటి పొరపాట్లు జరగవని వెల్లడించారు. ప్రజా సమస్యలపై పోరాడాలని రవీందర్ యాదవ్ కు సూచించారు. త్వరలోనే గుడ్ న్యూస్ ఉంటుందని చెప్పారు. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతమని ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాలను మరింత ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నట్లుగా తెలిపారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. ఎంత మంది పార్టీలు మారినా రానున్న అన్ని ఎన్నికల్లో భారాస గెలుపును ఎవరూ ఆపలేరని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన సంతోషంతో పని చేస్తామని వెల్లడించారు.

## గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి

## వాహనాలు నడిపిన 13 మందికి 19,500/- వేల రూపాయల జరిమానా




**గజ్వేల్ మే 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 13, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 13 మందికి ? 19,500/-వేల రూపాయల జరిమాన విధించారులిఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు




**-పసుపు కొమ్ములతో వాసవి మాతకు అభిషేకం...**

**గజ్వేల్ మే 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో బుధవారం వాసవి మాత జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు కొమ్ములతో అభిషేకం నిర్వహించి, సామూహిక వాసవి కన్యకా పరమేశ్వరి పారాయణం, కుంకుమార్చన, అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి, వాసవి మాత కీర్తనలు భజనలు ఆలపించి, కన్యకా పరమేశ్వరి మాతను, ప్రత్యేకంగా పూజించారు, అనంతరం ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ నూతన కమిటీ కార్యవర్గం సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం వైభవంగా నిర్వహించారు,

## విత్తన ఎరువులు పురుగు మందుల విక్రయాలకు వరంగల్ కు ఉన్నమంచి పేరును డీలర్లు కొనసాగించాలి




**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సీడ్, ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ డీలర్స్, వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశం**

**హనుమకొండ మే07(మనవార్త ప్రతినిధి):**నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,పురుగు నివారణ మందుల అమ్మకాలలో వరంగల్ జిల్లాకు మంచి పేరు ఉందని,ఇదే విధానంలో విత్తన, ఎరువులు,పెస్టిసైడ్స్ డీలర్లు ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సీడ్, ఫర్టిలైజర్,ఫెస్టిసైడ్ డీలర్స్,వివిధ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నాణ్యమైన విత్తనాలు, ఎరువుల విక్రయాలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించి నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయించినట్లయితే చట్ట ప్రకారం డీలర్లపై తీసుకునే కఠిన చర్యలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విత్తన, ఎరువుల డీలర్లు దుకాణదారులకు వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ సీడ్స్,ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ విక్రయాలకు సంబంధించి వరంగల్ కు ఒక నమ్మకం ఉందని ఆ నమ్మకాన్ని కొనసాగించాలని అన్నారు.చుట్టుపక్కల జిల్లాల నుంచి రైతులు ఇక్కడికి వచ్చి తీసుకెళ్తుంటారని అన్నారు. రైతులు కొనుగోలు చేసిన దానికి బిల్లులు తప్పనిసరిగా డీలర్లు ఇవ్వాలన్నారు.డీలర్లు తమ దుకాణాల ద్వారా చేపట్టే విత్తన, ఎరువులు,పురుగు మందుల క్రయవిక్రయాలకు సంబంధించి రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు చేయాలన్నారు.అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు సంబంధిత రికార్డు లను చూపించాల్సి ఉంటుందన్నారు. నకిలీ విత్తన,ఎరువులు,పురుగు మందుల గురించి ఏదైనా సమాచారం వస్తే వెంటనే టాస్కోర్స్ కమిటీ అధికారులకు అందించాలన్నారు.ఒక్క రైతు కూడా నష్టం రావొద్దన్నారు.సీజన్ లో ఎక్కడ కూడా విత్తన ఎరువులు పురుగు మందులకు కొరత, ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని డీలర్లకు తెలియజేశారు.పలువురు డీలర్లకు ఇ-పాస్ మిషన్ల ను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, సతీష్ బాబు, ఇతర అధికారులు, సీడ్, పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్ డీలర్లు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర కోకోనట్ షాప్ ఆధ్వర్యంలో హనుమాన్ స్వాములకు అన్నప్రసాదం



**గజ్వేల్ మే 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ విఘ్నేశ్వర కోకోనట్ షాప్ యజమాని నరసింహారావు నాగమణి దంపతుల సౌజన్యంతో గజ్వేల్ నల్లవాగుగడ్డ హనుమాన్ స్వాములకు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా నరసింహారావు నాగమణి దంపతులు మాట్లాడుతూ మా పెళ్లి రోజు సందర్భంగా హనుమాన్ దీక్ష స్వాములకు అన్నప్రసాదం అందజేయడం సంతోషంగా ఉందని అందరికీ హనుమాన్ స్వామి కరుణాకటాక్షాలతో అందరూ సౌభాగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు,హనుమాన్ మాల ధారణ వల్ల సంపూర్ణ ఆరోగ్యం, కోరిన కోర్కెలు నెరవేరుతాయని అన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గజ్వేల్ వే 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మజీద్ పల్లి గ్రామ జెడ్పిహెచ్ఎస్ 2006 2007 10వ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుదవారం గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని, కష్ట సుఖాలను పంచుకున్నారు, ఇకనుండి ప్రతి సంవత్సరం ఒకచోట కలుసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు,అనంతరం చిన్ననాడు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులకు సన్మానించి జ్ఞాపిక అందజేశారు, చాలా రోజుల తర్వాత అందర్నీ ఒక చోట చేర్చి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుకు సహకరించిన స్నేహితులకు, అభినందనలు తెలిపిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం



**మల్యాల. వే 07(మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన కొత్త కొండ నడిపి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ,వెలుమా లక్ష్మారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి ,సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, కనకట్ల జలంధర్ సంత ప్రకాష్ రెడ్డి సతీష్ రెడ్డి. ప్రతాప్, హరినాథ్, కొండబత్తిని అనిల్, మర్రి లక్ష్మణ్, కొత్తకొండ శ్రీనివాస్ , మల్లేశం మిలిటరీ శీను నక్కా అనిల్, కిషన్ రెడ్డి ,రఫిక్ ఖాన్ ,సైదాల అంజయ్య తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



**గజ్వేల్ వే 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద బుధవారం గజ్వేల్ ప్రభుత్వ పాఠశాల 1984 సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ఎవరు వడదెబ్బ బారిన పడకుదని సదుద్దేశంతో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. గజ్వేల్ పట్టణంలో బుధవారం నాడు అంగడి జరుగుతుంది కావున ఇతర గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చి తమ కు అవసరమైన వస్తువులను కొనుగోలు చేస్తారు కాబట్టి వారికి వడ దెబ్బ తగలకుండా అంబలి పంపిణీ కార్యక్రమం చేపట్టామని అన్నారు ఈ కార్యక్రమానికి సహకరించిన పూర్వ విద్యార్థుల ను అభినందిస్తున్నామని ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో మున్ముందు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి,లయన్ నేతి శ్రీనివాస్, ఉమాదేవి, బ్రమరాంబ సుచరిత, ఎన్ సీ శ్రీనివాస్, గంగిశెట్టి శ్రీనివాస్, జగ్గయ్య గారి శ్రీనివాస్, రాందాస్ గౌడ్, తోట బిక్షపతి, గుంటుకు యాదగిరి, దూబకుంట లక్ష్మణ్, నర్సింలు, నేతి వేణుగోపాల్, ఓబుల్ రెడ్డి, గందె రమేష్, శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి, కృష్ణవేణి, జ్ఞానేశ్వర్, గౌరీశెట్టి శ్రీనివాస్,1984 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు

## గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరికలు..



**శేరిలింగంపల్లి మే 7 (మన వార్త ప్రతినిధి)**
శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. బుధవారం రోజున మసీద్ బండ మారబోయిన రవి యాదవ్ కార్యాలయం లో బి ఆర్ ఎస్ పార్టీ లోకి గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువత జాయిన్ కావడం జరిగింది. బి ఆర్ ఎస్ యువ నాయకులు రవి యాదవ్ మాట్లాడుతూ పార్టీ లకి యువత వెన్న ముక లాంటిది మా పార్టీ లోకి చేరడం మాకు ఎంతో సంతోషం గా ఉంది అంటూ చెప్పుకొచ్చారు.అనంతరం యూత్ లీడర్ సాయి మాట్లాడుతూ కే టీ ఆర్ హైదరాబాద్ కి చేసిన సేవలు అందరు మరిచి కాంగ్రెస్ కి ఓటు వేసి గెలిపించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక చేసింది ఏం ఉంది అని దుయ్య బట్టారు. రేవంత్ రెడ్డి ఎపుడు చూడు కే సి ఆర్ మీద లేదా బి ఆర్ ఎస్ గవర్నమెంట్ మీద చెడు గా చెప్పడం తప్ప రేవంత్ రెడ్డి ప్రజలకు చేసింది ఏం లేదు అని చెప్పుకొచ్చారు. ఈసారి వచ్చేది బి ఆర్ ఎస్ పార్టీ అధికారం లోకి వస్తుంది అని అన్నారు మా యువత మద్దతు ఎల్లవేళలా మారబోయిన రవి యాదవ్ ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు, గడ్డం శ్రీనివాస్, శంకర్, శ్రీకాంత్ యాదవ్, స్వామి,కార్తీక్, మనోజ్, ఆకాష్, చోటు, చరణ్, బన్నీ, ఆకాష్ కుమార్, సాయి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గానికి సన్మానం



**గజ్వేల్ మే 07 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద బుదవారం ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల, పట్టణ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మర్కుక్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ ఆధ్వర్యంలో గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జగ్గయ్య గారిశేఖర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల, పట్టణ అధ్యక్షుడు గౌరీ శంకర్, కార్యవర్గ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, మర్కుక్ మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి



**–మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేసిన గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి...**

**వెంకటాపురం మే 7 మనవార్త**
బుధవారం రోజున వెంకటాపురం మండల కేంద్రంలో సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించడానికి విచ్చేసిన హౌసింగ్ శాఖ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి కలిసి గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు.ఆదిమ జాతి తెగలు వెనుక బడి ఉన్నారని,మా చట్టాలు జీవోలు పూర్తి స్థాయిలో అమలు కావాలంటే మాకు ప్రత్యేకంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేస్తే మా జీవన విధానానికి లా ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నో ఫిర్యాదు చేసినప్పటికీ ధర్నాలు,రాస్తారో చేసినప్పటికీ ఈ ప్రభుత్వం ఆదివాసులపై నిరంకుశ విధానాన్ని చూపుతుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తర్వాత భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేసి ఆదివాసి జీవన విధానానికి తోడ్పడేలా చూడాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి వెంకటకృష్ణ,వెంకటాపురం మండల నాయకులు పర్శిక అనిల్,పూనెం అర్జున్, బాబురావు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## బీరప్ప కమరతి స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నప్రభుత్వ విప్..



**వేములవాడ , మే 07 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో శ్రీ బీరప్ప స్వామి కామారతి ల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు, స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సత్కరించారు.

## 108 బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో స్వర్ణగిరీశునికి పాదపద్మార్చన...



**–అంగరంగ వైభవంగా వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం....**

**–శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా అమ్మవారికి నవ కలుశా అభిషేకం....**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**
అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో సుప్రభాత సేవను ఆలయ అర్చకులు విశేషంగా నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించారు. నేటి 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి సువర్ణ బిందె తీర్థంను బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో బుధవారం రోజు శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా అమ్మవారికి నవ కలుశా అభిషేకాన్ని ఆలయ అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు 108 బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో , శ్రీస్వామి వారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణల నడుమ భక్తి గీతా లాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం స్వామివారిని భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## యాదగిరిగుట్టలో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**–విద్యుత్ శాఖ ఏఈ సురేంద్ర నాయడు నేడోక ప్రకటనలో వెల్లడి....**

**–విశ్వసుందరీ పోటీదారుల రాకకు యాదాద్రి ముస్తాబు....**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తేదీ 08.05.2025 (గురువారం) యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సురేంద్ర నాయడు బుధవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వ సుందరీ పోటీదారుల రాకకు ముస్తాబు..72వ మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ ఆతిధ్యం ఇస్తున్న సందర్భంగా మిస్ వరల్డ్ పోటీలకు వచ్చే వారంతా యాదగిరి గుట్ట దేవస్థానం సందర్శించనున్న నేపథ్యంలో యాదగిరిగుట్ట పట్టణ రహదారులకు ఇరువైపులా ఆకర్షణీయంగా తీర్చిద్దేందుకు విద్యుత్ స్తంభాలకు రంగులు వేయనున్న సందర్భంగా యాదగిరిగుట్ట మెయిన్ రోడ్డు పాదాల నుండి గుండ్లపల్లి వరకు.. మార్కెట్ యార్డు కు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని , వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

## వాసవి మాత జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం రోజు ఆర్య వైశ్యుల ఇలవేల్పు , కులదైవమైన శ్రీ వాసవి కన్యాకపరమేశ్వరి అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో అమ్మవారి చిత్రపటం ముందు పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూర్ణకుంభంతో , వేదమంత్రాలతో స్వాగతం పలుకగా ప్రత్యేక పూజలు చేసిన బీర్ల అయిలయ్య వాసవి మాతకు పూలమాలలు సమర్పించారు. అనంతరం శేష వస్త్రాలతో సత్కరించి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఆయిలయ్య దాతృత్వంతో ఆలయానికి వేసిన రంగులను ఆయన పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఆర్య వైశ్యులతో తనకు చిన్నప్పటినుండి స్నేహ సంబంధాలు కొనసాగుతున్నాయని , తన గెలుపులో మెజారిటీలో ఆర్యవైశ్యుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేశారు. క్రమశిక్షణ వర్తక వ్యాపారం ఇతరులతో నడుచుకునే విధానం..ఓపిక పలు అంశాలలో ఆర్యవైశ్యుల ద్వారానే నేర్చుకోవాలని అన్నారు.

## లోటస్ టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీర్ల ఆయిలయ్య...



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని లోటస్ టెంపుల్ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య బుధవారం రోజు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు లోటస్ టెంపుల్ నిర్వాహకులు మరియు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం ఆశీర్వదించి వాసవి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బునాది గాని కాల్వల మరమ్మతుకు 269 కోట్లు మంజూరు



**-బునాది గాని కల్వ వనులను త్వరగా పూర్తి చేయాలి...**

**-ఇరిగేషన్ రెవెన్యూ అధికారులను కోరిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మక్తానంతారం ఏర్రగుంట గ్రామాల వద్ద బునాది గాని కాల్వ పనులు త్వరితగతిన ప్రారంబించడానికి ఇరిగేషన్ , రెవెన్యూ అధికారులతో మరియు రైతులతో , నాయకులతో కలిసి బుధవారం రోజు కాలువ వెంబడి తిరిగి పరిశీలించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. బునాధి గాని కాల్వ పనులను పరిశీలించి , 269 కోట్ల రూపాయల పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను త్వరగా పూర్తిచేయాలని తెలియజేశారు. అనంతరం కాలువ పనులు త్వరితగతిన ప్రారంబించాలని ఇరిగేషన్ , రెవెన్యూ అధికారులు , ఆర్డీవో క్రిష్నా రెడ్డి , స్పెషల్ డిప్యూటి కలెక్టర్ లాండ్ ఎక్వసేషన్ జగ్గన్నాదరావు , ఇరిగేషన్ యస్సి వెంకటేశ్వర్లు , ఈఈ పోచమల్లు , డీఈ లావణ్య , ఏజెన్సీ వారితో రివ్యూ సమావేశం నిర్వహించారు.

## ఉప లోకాయుక్తను కలిసిన సీడబ్ల్యూసీ ఛైర్పర్సన్



**హన్మకొండ మే 07 (మన వార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ఉప లోకాయుక్త, రిటైర్డు న్యాయమూర్తిని బీఎన్ జగ్జీవన్ కుమార్ ను బుధవారం రోజున వివిధ కార్యక్రమాలలో పాల్గొను నిమిత్తం హనుమకొండకు రాగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు, న్యాయమూర్తిగా పదవి విరమణ చేసాక ఇటీవల రాష్ట్ర గవర్నర్ చే ఉపలోకాయుక్తగా నియనింపబడిన తర్వాత తొలిసారి హనుమకొండకు రాగా ఛైర్పర్సన్ అనిల్ చందర్ రావు మర్యాదపూర్వకంగా కలుసుకొని బాలల పరిరక్షణ అంశాల గురించి మాట్లాడారు.లోకాయుక్త కేసులు విచారణ పరిధి మరియు ప్రజల్లో లోకాయుక్త పని విధానం అవగాహన కల్పించడం గురించి చర్చించారు.ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది పుప్పాల శ్రీనివాస్, లేబర్ కోర్టు సూపరిండెంటెంట్ మూర్తి,కోర్టు సిబ్బంది శివ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికి సుధాకర్ ఉప లోకాయుక్త జీవన్ కుమార్ ను ఘనంగా సన్మానించారు.

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం వద్ద వైద్య శిబిరం..



**వాజేడు మే 7 మనవార్త**

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,బద్రాచలం ఎమ్మెల్యే తెల్లం ఎంకట్రావ్ బుధవారం రోజున ములుగు జిల్లాలోని వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పూజ కార్యక్రమం నిర్వహించగా పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది టేకులగూడెం గ్రామంలో కొడవల కణ వ్యాధి నిర్ధారణ పరీక్షలు లక్షణాలు లేని మలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగినది.ఈ శిబిరం నందు 70 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగినది.వాతావరణ మార్పుల వలన ఎండ తీవ్రత పెరిగి భూగర్భ జలం ఇంకిపోతున్న వేల ఉపరితలం మొత్తం అత్యధిక ఉష్ణోగ్రతలు ఉంటున్నాయని దీని వలన వచ్చే వడదెబ్బ, ఇతర సంబంధిత వ్యాధులు గురికాకుండా ప్రజలకు ఆరోగ్య విద్యా బోధన చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎచ్ఈఓ వేణుగోపాలకృష్ణ,ఎచ్ఏ తిరుపతి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ఉన్నప్పటికీ సంక్షేమ ఫలాలు అమలు



**-పేదవారి కళను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం...**

**-అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...**

**-రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...**

**వాజేడు మే 7 మనవార్త**

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం జిల్లాలోని వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నాగారం నుండి పాయబట్ల వరకు 400 లక్షలు తో బి.టి రోడ్డు నిర్మాణ పనులు,150 లక్షల అంచనా విలువ తో వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఎడ్చర్లపల్లి నుండి ముత్తారం వరకు 300 లక్ష తో బి.టి. రోడ్డు నిర్మాణం పనులను శంకుస్థాపనలు, 14 లక్షలతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనము ను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి ప్రారంభించినారు.అనంతరం కొంగాల గ్రామం 57 మందికి , నాగారం గ్రామం 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు.అనంతరం వెంకటాపురం మండలం కేంద్రం లో అంచనా విలువ 60 లక్షల నిధులతో ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (పి.ఆర్) కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి శంకుస్థాపన చేశారు.పాత్రపురం గ్రామంలోని రైతు వైదిక లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు.ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వాజేడు, వెంకటాపూరం మండలాలలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు.గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు.తాను ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు.ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు.ఈ కార్యక్రమములలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు,మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై మండల స్థాయి బ్యాంకర్ల సమావేశాలు



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాజీవ్ యువ వికాసం పథకం అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక , బ్యాంకు లింకేజ్ ప్రక్రియలను సమీక్షించేందుకు జిల్లాలోని వివిధ మండలాలలో మండల స్థాయి బ్యాంకర్ల సమితి బుధవారం రోజున సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ , యస్.సి. కార్పోరేషన్ జినుకల శ్యామ్ సుందర్ పథకం మార్గ దర్శకాలను వివరించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో మండల అభివృద్ధి అధికారులు ఎంపిడిఓలు , మున్సిపల్ కమీషనర్లు , బ్యాంక్ మేనేజర్లు పరస్పర సమన్వయంతో పని చేయాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుల డెస్క్ వెరిఫికేషన్‌ను ఎంపిడిఓలు , మున్సిపల్ కమీషనర్లు సమగ్రంగా పూర్తి చేసి వెంటనే సంబంధిత బ్యాంకర్లకు సమర్పించాలని సూచించారు. మే 10వ తేదీ లోపు తాత్కాలిక లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ , మైనారిటీల సంక్షేమ అధికారి యాదయ్య మాట్లాడుతూ బ్యాంకులు , ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు సమన్వయంతో పని చేయాలని , బ్యాంకులకు పంపిన జాబితాలను పరిశీలించి దినసరి పురోగతి నివేదికలను ఎంపిడిఓల ద్వారా ప్రధాన కార్యాలయానికి అందించాలని ఆదేశించారు. .ఈ సమావేశంలో అడ్డగూడూరు , గుండాల , ఆత్మకూర్ , మోత్కూర్ , చౌటుప్పల్ , నారాయణపూర్ , రామన్నపేట్ , వలిగొండ మండలాల ఎంపిడిఓలు , మున్సిపల్ కమీషనర్లు , లీడ్ బ్యాంక్ మేనేజర్ కె. శివరామకృష్ణ , వంశీ బ్రాంచ్ మేనేజర్లు తదితరులుహొపాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల పట్ల జాగ్రత్త వహించాలి

**-నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాబోవు వానకాలం 2025 గాను పత్తి విత్తన కొనుగోలు చేయు ప్రతి రైతు సోదర సోదరిమణులు నకిలి పత్తి విత్తనాల నుండి జాగ్రత్త వహించాలి. విత్తనాల లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ నుండి మాత్రమే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలి. కొనుగోలు చేసిన పత్తి విత్తనాలకు తప్పనిసరిగా రశీధు పొందాలి..పంట కాలం ముగిసే వరికి ఆ యొక్క రశీధును జాగ్రత్త పరచాలి. పత్తి విత్తన నాన్యత లోపం వలన జరిగే పంట నష్టంను నిర్ధరించి , పంట నష్ట పరిహారం ఇపించడానికి పత్తి విత్తన కొనుగోలు రశీధు తప్పనిసరి అని గుర్తుంచుకోవాలి. కొనుగోలు చేయధలిచిన ప్రతి పత్తి విత్తన ప్యాకెట్ పైన ప్యాకింగ్ తేదీని సరిచూసుకోవాలి. “ఎం ఆర్ పి”రేటు కన్న ఎక్కువ ఇచ్చి పత్తి విత్తనాలు కొనగోలు చేయకండి. ఎవరైన ఎం ఆర్ పి రేటు కన్నా ఎక్కువ అమ్మజూపిన వెంటనే మీ మండల వ్యవసాయ అధికారికి తెలియ చేయండి. మీకు సమీపంలో లైసెన్స్ కలిగి విత్తన డీలర్ నుంచి కాకుండా వేరే ఎవరి ధగర నుండి పత్తి విత్తనాలు కొనకుడదు. మరి ముఖ్యంగా విడి పత్తి విత్తనాలు అమ్మే వారి దగ్గర , రాత్రి సమయంలో అమ్మే వారి దగ్గర , ఎం ఆర్ పి ధరల కంటే తక్కువగా అమ్మే వారి దగ్గర , అనుమానాస్పదంగా వ్యవహరించే వారి దగ్గర , అసలు కొనకండి. అవి నకిలి విత్తనాలు కావచ్చు. ఎవరైన నకిలి పత్తి విత్తనాలు అమ్మతానికి ప్రయత్నం చేస్తే వెంటనే ఆ యొక్క సమాచారం మీ మండల వ్యవసాయ అధికారికి గోప్యంగా తెలియచేయండి. మండల వ్యవసాయ అధికారి వచ్చి అట్టి వారి నుండి నాకిలి విత్తనాలను స్వాధీనం చేసుకొని వారిపై క్రిమినల్ కేసులు పెట్టి ఛట్టరిత్యా చర్యలు తీసుకుంటారని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.

## అందుగూడ గ్రామం, లో కార్డెన్ సర్చ్ జైనూర్ సిఐ రమేష్



**జైనూర్ మే 7 ( మన వార్త )** ప్రతినిధి , ఈ రోజు ఉదయం జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అందుగూడ గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ఆపరేషన్ సీఐ శ్రీ ఈ. రమేశ్ గారి నేతృత్వంలో, ఎస్ఐ శ్రీ జి. రవికుమార్, లింగాపూర్ ఎస్ఐ అనిల్ కుమార్, కెరమెరి ఎస్ఐ మధుకర్, సివిల్ పోలీస్ సిబ్బంది మరియు %ు+ట్రా% బృందంతో కలిసి నిర్వహించబడింది. మొత్తం 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఆపరేషన్ వివరాలు్న 60 ఇండ్లలో తనిఖీలు8 లీటర్ల అక్రమ %×ణ% మద్యం స్వాధీనం 50 లీటర్ల జాగ్రి వాష్ (బెల్లం నీరు) ధ్వంసం అనుమానాస్పద వాహనాల తనిఖీ, వాహన పత్రాలు, నెంబర్ ప్లేట్లు పరిశీలన హెచ్చరిక అక్రమ మద్యం పై కఠిన చర్యలు అక్రమంగా మద్యం తయారీ, నిల్వ, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. ఇది శిక్షార్హ నేరం. ఇటువంటి అక్రమ కార్యకలాపాలు సమాజంలో భద్రతకు ముప్పుగా నిలుస్తున్నందున, వారిని నేరస్థులుగా గుర్తించి కఠినంగా వ్యవహరించబడుతుంది. ప్రజలకు అవగాహన కార్యక్రమం ఆపరేషన్ అనంతరం గ్రామస్థులకు కౌన్సెలింగ్ నిర్వహించి రోడ్డు భద్రత, హెల్మెట్, లైసెన్స్ తప్పనిసరి సైబర్ మోసాలపై హెచ్చరికలు ఫేక్ లింకులు, వాహనాలకు చట్టబద్ధమైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు ఉండాలని సూచనలు ఆపరేషన్ అనంతరం గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగినది. ఈ ఆపరేషన్ సందర్భంగా గ్రామ ప్రజలు మంచి సహకారం అందించారు. భద్రతా పరిరక్షణ, నేర నివారణ కోసం ఇటువంటి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు పటిష్ఠంగా కొనసాగుతాయి. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి వెంటనే సమాచారాన్ని సమర్పించాలిని కోరుతున్నాము.

## సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి




**గంభీరావుపేట మే 7 మన వార్తా ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేసి అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు వెంటనే అందజేయాలని జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు.దోసల చంద్రం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగులు సబ్సిడీ రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ తప్పనిసరి పెట్టడంతో నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలు పెట్టుకుని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకుంటే సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం ద్వారా ఎంతోమంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను కోల్పోతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడానికి గతంలో ఏ ప్రభుత్వం పెట్టని నిబంధన పెట్టి నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు జల్లిందన్నారు. నిరుద్యోగులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి సబ్సిడీ రుణాలు అందజేయడానికి ఇలాంటి నిబంధనలు పెట్టకుండా బ్యాంకులకు సంబంధం లేకుండా నేరుగా ప్రభుత్వమే రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జై తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో దోసల చంద్రం ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## బస్తీ దవాఖాన వైద్యాధికారుల లిస్టు విడుదల



**–యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి..**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్తీ దావఖానాలందు వైద్యాధికారులు, ఎంబీబీఎస్ నియామక ప్రక్రియకు సంబంధించి ప్రొవిజినల్ మెరిట్ లిస్టును గౌరవ జిల్లా కలెక్టర్ వెబ్సైట్ **%https://yadadri.telangana.gov.in%** నందు ప్రదర్శించటమైనది. ఇట్టి జాబితాకు సంబంధించి , ఆక్షేపణలు , సలహాలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నచో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి , యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో తేదీ 09.05.2025 శుక్రవారం రోజు సాయంత్రం 5 గంటల లోపు సమర్పించవలసిందిగా యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కోరనైనది.

## జీతాలు లేక ఇబ్బంది పడుతున్న సిబ్బంది



**–పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి..**
**వేములవాడ మే 07 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర పిలుపుమేరకు అద్వర్యం లో బుధవారము వేములవాడ ఏరియా ఆసుపత్రి ఆవరణలోలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ 2025 మూడు నెలలుగా వేతనల విడుదల చేయాలని వేములవాడ ఏరియా ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. గత మూడు నెలల నుంచి వేతనాలు లేక ఇబ్బంది పడుతున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు . వేములవాడ ఏరియా ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో అన్ని సౌకర్యాలు కల్పించాలి..



**–యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు..**
**జమ్మికుంట, మే 07( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట గ్రంథాలయంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు మున్సిపల్ కమిషనర్ ను కోరారు.యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు పింగిలి చైతన్య రమేష్, దొడ్డే సంధ్య నవీన్ లు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఇటీవల జమ్మికుంట మున్సిపాలిటీ ఆస్తి పనుల వసూళ్ల విషయంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినందుకుగాను అందుకు కృషి చేసిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్ ను యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పింగళి చైతన్య రమేష్, దొడ్డి సంధ్య నవీన్ లు యువజన నాయకులతో కలిసి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ వారు మాట్లాడుతూ ఆస్తి పనుల వసూళ్ల విషయంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినందుగాను తెలంగాణ కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవి మూడు కోట్ల నిధులను జమ్మికుంట మున్సిపాలిటీకి మంజూరు చేసినందుకు గాను జమ్మికుంట గ్రంథాలయంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.జమ్మికుంట మరియు పరిసర ప్రాంతాలకు చెందిన యువతి యువకులు నిరుద్యోగులు ప్రభుత్వ ఉ ద్యోగాలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో నిరుద్యోగులకు జమ్మికుంట గ్రంథాలయంలో సరైన వసతులు లేక కరీంనగర్, హన్మకొండ, వరంగల్, హైదరాబాద్ వెళ్లి చదువుకోవాల్సి వస్తుందని ,దీనివల్ల నిరుద్యోగుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడడమే కాకుండా చదివించే స్తోమత లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నామనే మానసిక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తల్లిదండ్రులకు ఆర్థిక భారాన్ని కలిగిస్తున్నామని నిరుద్యోగులు,యువత ఆవేదనతో కుంగిపోతున్నారు. కావున నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చగల మన జమ్మికుంట గ్రంథాలయంలో 15 లక్షల విలువ గల పుస్తకాలు తో పాటు త్రాగునీటి వసతి, కుర్చీలు మరియు బాత్రూంలు సమకూర్చాలని, అలాగే జమ్మికుంట పట్టణ జనాభా పెరుగుదల దృష్ట్యా మంచినీటి ఎద్దడి ఒక లక్ష యాభై వేల లీటర్ల సౌకర్యం గల మంచినీళ్ల ట్యాంకును ఏర్పాటు చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ మహమ్మద్ సజ్జత్ అలీ, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు గోస్కుల నాగమణి, ప్రధాన కార్యదర్శి అజయ్, కార్యదర్శులు గొడుగు మానస, రోమాల రాజకుమార్, పాతకాల రమేష్,మండల అధ్యక్షుడు బొడిగె శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వినయ్, శ్యామ్, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, మహేష్, కార్యదర్శులు రవి, అజయ్, 15వ వార్డు అధ్యక్షులు మైస సురేష్, 22వ వార్డ్ అధ్యక్షులు మలుగూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్, విజయవంతం.. మండల కేంద్రంలో సంబరాలు



**చిన్న శంకరంపేట మే 07(చిన్న శంకరంపేట మన వార్త ప్రతినిధి నరేందర్)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో చేగుంట మెదక్ రహదారిపై ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో పార్టీలకతీతంగా పటాకులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు, భారతదేశంలో 145 కోట్ల ప్రజల కోరిక తీర్చడం కోసం కేంద్రంలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, అన్ని పార్టీల నాయకులు ఆరోజు అటాక్ జరగగానే కేంద్ర ప్రభుత్వం ఎటువంటి తీసుకోవాలని అవసరమైతే యుద్ధానికి సిద్ధంగా ముందుకు పోవాలని, 145 కోట్ల ప్రజలు మద్దతుగా ఉంటారని ఆరోజు చెప్పడం జరిగిందని వారు గుర్తు చేశారు, ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం సంతోషంగా ఉందని, ప్రపంచం నాలుమూలలో ఎక్కడ దాగి ఉన్న వదిలిపెట్టేది లేదని, భారత ఆర్మీ ముందుకు వస్తే ఎవరు తట్టుకోలేరని, ఇండియన్ ఆర్మీ తలుచుకుంటే 15 నిమిషాలలో పాకిస్తాన్ మొత్తం తుడుచుక పోతుందని వారన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పోగుల రాజు, జిల్లా నాయకులు మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దశరథం సీనియర్ నాయకులు మనం నర్సింలు ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు శంకర్, బిజెపి నాయకులు మహేష్, సాయికిరణ్, కుమార్, శివ, తోపాటు వివిధ పార్టీ నాయకులు సురేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్



**వేములవాడ మే 07 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
జిల్లా కోర్టులో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజను బుధవారం వేములవాడ సీనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజిపి) బొడ్డు ప్రశాంత్ కుమార్ మర్యాదపూర్వకంగా పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## అభిమానం చాటుకున్న ఓదెల నరేష్



**వేములవాడ మే 07 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడా శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి బుధవారం రోజున న్యూస్ యాంకర్ అల్లాడి రాధిక శ్రీనివాస్ పెళ్లి రోజు సందర్భంగా వికలాంగుడు ఓదెల నరేష్ రాజన్న దర్శనం అనంతరం బద్ది పోచమ్మ భీమేశ్వరాలయం వారి వెంట దగ్గర ఉండి దర్శనానంతరం గొప్ప మనసుతో శాలువాతో సన్మానించి తన అభిమానాన్ని చాటుకున్నాడు వారి కుటుంబం సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కలిగి ఉ ండాలని వికలాంగుడు నరేష్ కోరుతున్నాడు.

## హైదరాబాద్ కాచిగూడ రైల్వే స్టేషన్ లో మాక్ డ్రిల్..



**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి, మే7( మనవార్త)**
కేంద్ర హోమ్ శాఖ ఆదేశాలతో సౌత్ సెంట్రల్ రైల్వే పలు రైల్వే స్టేషన్లలో మార్క్ డ్రిల్.. కాచిగూడ, రాయచూర్, ఔరంగాబాద్ ఈ మూడు రైల్వేస్టేషన్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్న రైల్వే అధికారులు. సౌత్ సెంట్రల్ రైల్వే సివిల్ డిఫెన్స్ కంట్రోలర్ ఉదయ్ నాథ్ కోట్ల ఆధ్వర్యంలో ఈ డ్రిల్ జరగనుంది. పౌర రక్షణ వాలంటీర్స్ సంబంధిత సిబ్బందితో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ల ఆధ్వర్యంలో ఈ డ్రిల్ నిర్వహించనున్నారు.అత్యవసర పరిస్థితులలో అన్ని విభాగాలను సమన్వయం చేస్తూ దాడులు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకి సిబ్బందికి అవగాహన కల్పించనున్నారు.వైమానిక దాడుల హెచ్చరిక సైరన్ రిహాల్సర్ అగ్నిమాపక ప్రాథమిక లైఫ్ సపోర్ట్ రెస్క్యూ ఆపరేషన్ పౌర రక్షణ సేవలపై పలు సూచనలు చేయనున్నారు. యుద్ధ సమయంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు రైల్వే సిబ్బంది ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం వాటిని అప్రమత్తం చేసి ముందు జాగ్రత్తలను ఈ రిహార్సల్స్ లో తెలియజేయనున్నారు.

# ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి



**-ఆపరేషన్ సింధూర్ లో సైనికుల పాత్ర మరువలేనిది...**

**-టి యు డబ్ల్యు జే రాష్ట్ర కార్యదర్శి బిఆర్ఎస్ మండల నాయకులు గుండు ముత్తయ్య గౌడ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రపంచ మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని పూర్తిగా అంత మొందిస్తేనే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో శాంతి , సామరస్యం నెలకొంటుందని టి యు డబ్ల్యు జే రాష్ట్ర కార్యదర్శి బిఆర్ఎస్ మండల నాయకులు గుండు ముత్తయ్య గౌడ్ అన్నారు. బుధవారం రోజు ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న ఏ దేశంలో ఉన్న నష్టం జరుగుతుందే తప్ప లాభం లేదన్నారు. ఉగ్రవాదం నిర్మూలన అంశంలో ప్రపంచంలోని అన్ని దేశాది నేతలు ఏకమై ఉగ్రవాదంను నిర్మూలించాలని విజ్ఞప్తి చేశారు. పహాల్గంలో అమాయక ప్రజలను , పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద మూకలను వదలొద్దని దేశ ప్రజలు కేంద్ర ప్రభుత్వంను కోరుతున్నారని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ లో విరోచిత దాడులు చేసిన భారత సైన్యం పాత్ర మరువలేనిదని కొనియాడారు. ప్రముత్తంగా ఉండి ఉగ్రవాదులు చేసే దాడులను దీటుగా ఎదుర్కొని దేశ ప్రజలను దేశాన్ని సైనికులు రక్షించాలని కోరారు.

## ఆలయఫౌండేషన్ సహకారంతో బాధితుని జైపూర్ ఫుట్ అందజేత



**జమ్మికుంట, మే 07( మన వార్త ప్రతినిధి):**
నిరుపేద బాధితులకు ఆలయఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా నిలుస్తున్నది.ప్రమాదంలో కాలు కోల్పోయిన వ్యక్తికి జైపూర్ ఫుట్ అందజేసి మరోమారు మానవత్వాన్ని చాటుకుని పుణ్యాన్ని కూడబెట్టుకున్నారు. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన మ్యాకమల్ల మొగిలి అనే కార్మికునికి ప్రమాదవశాత్తు తన కుడికాలు కోల్పోయి ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో అతనికి భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో తనకు జైపూర్ ఫుట్ ను అందజేశారు. సహకారాన్ని అందించిన ఆలయఫౌండేషన్ నరహరికి బాధితుడు ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధి హామీ పనుల్లో సౌకర్యాల లేమి





**-ఎండ వేడికి కార్మికుల ఇబ్బందులు...**

**జమ్మికుంట/ఇల్లందకుంట, మే 07( మన వార్త ప్రతినిధి):**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. పనిచేసే చోట పని చేసే కార్మికులకు కనీస సౌకర్యాలు లేక కార్మికులు ఇబ్బంది పడుతుంటే ఫీల్డ్ అసిస్టెంట్ మాత్రం అవకతకులు చేస్తూ ఉపాధి హామీ నిధులను స్వాహా చేస్తుంది. వివరాల్లోకి వెళితే ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామంలో గత కొన్ని రోజులుగా 100 రోజుల పని గ్రామంలోని చెరువులో ప్రారంభమయ్యాయి.ఎండలు తీవ్రంగా ఉన్నాయి అనే ఉద్దేశంతో ప్రభుత్వ అధికారులు ఉదయం 7 నుండి 10 గంటల వరకు కార్మికులు పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అయినా కూడా ఎండ తీవ్రంగా ఉండడం వలన కార్మికులు ఎండ దెబ్బకు గురవుతున్నారు.ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రదేశంలో కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులు ఆదేశించారు. కాని స్థానికంగా ఉండే ఫీల్డ్ ఆఫీసర్, గ్రామపంచాయతీ అధికారులు సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని కార్మికులు వాపోతున్నారు. కనీసం పని జరుగుతున్న సమయంలో మంచినీరు, ప్రథమ చికిత్సకు కావాల్సిన మందులు, పనిచేస్తున్న సమయంలో అలసిపోతే కూర్చోడానికి కనీసం నీడ కోసం పరదాలు,టెంట్ కూడా ఏర్పాటు చేయకుండా పనులు చేపిస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో నడిచే వందరోజుల పని లో వంద మంది పాల్గొంటే 120 మంది అని చెప్పి లెక్కలు రాస్తున్నారని ఇండ్లలో ఉన్న వారికి కూడా పనిచేసినట్లు హాజరు బుక్కులో రాసి అదనంగా డబ్బులు వారి అకౌంట్లో పడేవిధంగా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎంపీడీవో, గ్రామ కార్యదర్శి ప్రత్యేక చొరవ చూపి కూలీలకోసం సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీలో జరుగుతున్న అవినీతి అవకతవగలపై విచారణ జరిపించాలని కార్మికులు కోరారు.

# మంత్రికి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**జమ్మికుంట, మే 07( మన వార్త ప్రతినిధి):**
మంత్రి పొన్నం ప్రభాకర్ కు జమ్మికుంట నాయకులు ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముందస్తు జన్మదిన వేడుకలను దేశిని కోటి ఆధ్వర్యంలో హుస్నాబాద్ లో నిర్వహించారు.మంత్రిని గజమాలతో సన్మానించి శాలువాలతో సత్కరించి, కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశిని కోటి మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు నుండి మంత్రి స్థాయి వరకు అంచలంచెలుగా ఎదుగుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడు, బీసీ రిజర్వేషన్ల కోసం కీలక పాత్ర పోషిస్తున్న పోన్నం ప్రభాకర్ ఆయుర్వేద్యాలతో అష్ట ఐశ్వర్యాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో మరెన్నో కీలకమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం వేడుకలు




**జమ్మికుంట, మే 07( మన వార్త ప్రతినిధి):**
ప్రపంచ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట లోని గాంధీ చౌరస్తా లో సీనియర్ క్రీడాకారులు కేక్ కటింగ్ చేసి ఘనంగా ప్రపంచ క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా సీనియర్ జాతీయ హాకీ క్రీడాకారులు మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు ప్రశాబ్దాలుగా జమ్మికుంట, హుజరాబాద్ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొని ఎన్నో పతకాలు సాధించిన ఘనత ఉందన్నారు. క్రీడాల పట్ల ఆసక్తి ఉన్నవారికి ఎల్లవేళలా మా సహాయ సాకారాలు అందిస్తామని తెలిపారు.అనంతరం జాతీయ క్రీడాలరులు బండ శ్రీనివాస్, రామ్ రాజా బాబు, అంబాల ప్రభాకర్ (ప్రభు) లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రామ్ శ్రీనివాస్, డి కె స్వామి, కుమార్, ఎగిత అశోక్, గండికోట సమ్మయ్య, రామ్ శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్, కొలుగూరి సురేష్ ,నరేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య





**జమ్మికుంట, మే 07( మన వార్త ప్రతినిధి):**
మనస్తాపానికి గురై రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జమ్మికుంట రైల్వే స్టేషన్ లో చోటు చేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం ఇళ్ళందకుంట మండలానికి చెందిన దార మొగిలి,రాజేశ్వరి దంపతుల కుమారుడు ఐలేష్ (24) ఇంటర్ చదువుతున్న సమయంలో ఒక యువతితో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది.యువతి వేరే వ్యక్తిని వివాహం చేసుకున్నది.దీనితో ఐలెష్ మానసికంగా కుంగిపోయాడు,మనస్తాపానికి గురై ఐలేష్ జమ్మికుంట రైల్వే స్టేషన్ లో బుధవారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.ప్రేమ కారణంగా మనోవేదన చెందెవాడని,ఆకరంగానే ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తల్లి, బంధువులు వెల్లడించారు.రామగుండం రైల్వే పోలిస్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.